ఈనాడు
epaper.eenadu.net






జీసీసీ సమ్మిట్ బుక్‌లెట్ ఆవిష్కరణలో చిన్న సీతారామిరెడ్డి, ముప్పాల శ్రీధర్, అభయ్ ఛాజెద్, చరణ్‌జ్యోత్ సింగ్ నందా, కేటీఆర్, సంజీబ్ సంఘీ, సంజీవ్‌కుమార్, దయానివాస్‌శర్మ

# జీసీసీ హబ్‌గా భారత్

- దేశంలోనే రెండో స్థానంలో హైదరాబాద్
- ఐసీఏఐ సమ్మిట్‌లో మాజీ మంత్రి కేటీఆర్

**మాదాపూర్, న్యూస్‌టుడే:** గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు భారత దేశం హబ్‌గా మారిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వీటి ఏర్పాటులో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ త్వరలోనే మొదటి స్థానానికి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ ఎకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) గురువారం మాదాపూర్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 3వ జీసీసీ సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా కేటీఆర్ ప్రసంగించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా టీఎస్ ఐపాస్ విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఫలితంగా బ్యాంకింగ్, ఫార్మా, ఐటీ, హెల్త్‌కేర్.. ఇలా వేర్వేరు రంగాల్లో భారీగా పెట్టుబడులు, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించగలిగామన్నారు. జీసీసీలు వ్యూహాత్మక, ఆవిష్కరణల కేంద్రాలుగా మారుతున్న క్రమంలో భారతదేశంలో సీఏల సేవలు కీలకమన్నారు. ఐసీఏఐ జాతీయ అధ్యక్షుడు చరణ్‌జ్యోత్ సింగ్ నందా మాట్లాడుతూ.. 1949లో కేవలం 50 మందితో ప్రారంభమైన ఐసీఏఐలో నేడు 5 లక్షల మంది సభ్యులు ఉన్నారన్నారు. ఎప్పటికప్పుడు నూతన కోర్సులను ప్రవేశపెట్టేందుకు ఐసీఏఐ కృషి చేస్తుందన్నారు. ప్రతిష్ఠాత్మకమైన వరల్డ్ ఫోరం ఆఫ్ ఎకౌంటెంట్స్ సదస్సును వచ్చే ఏడాది జనవరి 30 నుంచి మూడు రోజుల పాటు గ్రేటర్ నోయిడాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జీసీసీ సమ్మిట్ బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. సమ్మిట్ గ్రూప్ కన్వీనర్ సంజీబ్ సంఘీ, డిప్యూటీ కన్వీనర్ అభయ్ ఛాజెద్, ప్రోగ్రాం డైరెక్టర్లు దయానివాస్ శర్మ, ముప్పాల శ్రీధర్, ఐసీఏఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు సంజీవ్‌కుమార్, ఐసీఏఐ హైదరాబాద్ శాఖ ఛైర్మన్ చిన్నసీతారామిరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ

# గ్లోబల్ క్యాపబులిటి సెంటర్స్‌కు ప్రధాన కేంద్రంగా హైదరాబాద్

## ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నవతెలంగాణ-శేరిలింగంపల్లి**

హైదరాబాద్ గ్లోబల్ క్యాపబులిటి సెంటర్స్‌కు ప్రధాన కేంద్రంగా ఎదుగుతుందనీ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న జీసీసీ సమ్మిట్ సిరీస్ 2025, హెచ్ఐసీసీ సమ్మి ట్‌లో కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఇప్పుడు ఇండియాలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్‌కి ప్రధాన కేంద్రంగా వేగంగా ఎదుగుతోందనీ, త్వరలోనే హైదరాబాద్ బెంగళూర్‌ను మించిపోతుందని అన్నారు. ఈ అభివృద్ధిని ఏ వ్యక్తి కృషిగా కాకుండా, వ్యవస్థాత్మక సంస్కరణలు, సంస్థాగత స్థిరత్వం, పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు, మౌలిక వసతుల అభివృద్ధిగా అభివర్ణించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో చేపట్టిన పథకాలు, ముఖ్యంగా టిఎస్-ఐ పాస్, పాలనలో తీసుకున్న సంస్కరణలు గ్లోబల్ ఇన్వెస్టర్లను తెలంగాణ వైపు ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. ప్రస్తుత రాజకీయ మార్పులు ఉన్నప్పటికీ పెట్టుబడులను ఆకర్షించే ఈ వేగాన్ని కొనసాగించాలని కాంగ్రెస్ భత్వాన్ని కోరారు. ఆయన చార్టర్డ్ అకౌంటెంట్ల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించారు. నేటి ఆర్థిక సంస్కరణల, డిజిటల్ ఫైనాన్స్ యుగంలో వారు పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంపొందించడంలో, పారదర్శకతను, కార్పొరేట్ పాలనను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నా లేకపోయినా, తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి చెందాలని తన ఆకాంక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేష్ రంజన్, సిఏ చరణ్‌జోత్ సింగ్‌నందా, ఐసీఏఐ సెంట్రల్ అధ్యక్షుడు కౌన్సిల్ సభ్యులు, సిఏ.దయానివాస్‌శర్మ, సిఏ. శ్రీధర్ ముప్పాల, సిఏ.సంజిబ్ సంఘి, సిఏ. అభయ్‌కుమార్, జావేద్ పాల్గొన్నారు.



ABN ఆంధ్రజ్యోతి



హైదరాబాద్‌లో జరిగిన జీసీసీ సదస్సులో కేటీఆర్, ఐసీఏఐ అధ్యక్షుడు చరణ్‌జోత్ సింగ్ నందా తదితరులు

# జీసీసీల రాజధానిగా హైదరాబాద్

- ప్రపంచ స్థాయి మహానగరాలకు తీసిపోని విధంగా దూసుకెళుతోంది
- ప్రస్తుతం 350 జీసీసీలు ఉన్నాయి..
- 2030నాటికి 1,600కు పెరుగుతాయి
- ప్రతిపక్షంలో ఉన్నా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టమనే చెబుతా
- జీసీసీల సదస్సులో కేటీఆర్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): 'నేను ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నా చెప్పేది ఒక్కటే.. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టండి. ఇది ఒక నగరం మాత్రమే కాదు.. వైవిధ్యాలకు కేంద్ర బిందువు. ఆర్థికంగా ప్రపంచస్థాయి మహానగరాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఇప్పుడు దూసుకుపోతోంద'ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హెచ్ఐసీసీ వేదికగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్-ఐసీఏఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హైదరాబాద్ జీసీసీలకు రాజధానిగా మారిందని, దీని వెనక గత ప్రభుత్వ కృషి ఎంతో ఉందని చెప్పారు. ప్రస్తుతం రెండో స్థానంలో ఉండగా.. త్వరలోనే మొదటి స్థానానికి వస్తుందన్నారు. బెంగళూరును దాటి మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. పదేళ్ల పాటు అన్ని రంగాల్లో, అన్ని కోణాల్లో హైదరాబాద్‌ను సమగ్రంగా తీర్చిదిద్దడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో 350 వరకు జీసీసీలు ఉండగా, 2030 నాటికి 1,600కు పైగా ఏర్పాటు కావడంతో పాటు 19 లక్షల మంది నిపుణులకు ఉద్యోగావకాశాలు వస్తాయన్న ధీమా వ్యక్తం చేశారు. వ్యక్తుల ఆధారంగా కాకుండా శాశ్వతంగా మంచి ఫలితాలు వచ్చేలా వ్యవస్థలు, చట్టాలు, సంస్కరణలను తీసుకురావడం వల్ల తెలంగాణ వ్యాపార, వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. అందుకే బ్యాంకింగ్, ఫార్మా, హెల్త్‌కేర్, ఐటీ రంగాల్లో భారీగా పెట్టుబడులు, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించగలిగిందన్నారు. 15 రోజుల్లోనే పరిశ్రమలకు అనుమతులు వచ్చేలా టీఎస్ ఐపాస్‌ను తెచ్చామని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో అత్యంత అనుకూలమైన వాతావరణం, వనరులు, మౌలిక వసతులు ఉన్నాయన్నారు. రాజకీయాలు మారుతాయి, కానీ రాష్ట్ర పురోగతి మారాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకపోయినా తెలంగాణకు భారీగా పెట్టుబడులు రావాలని ఎప్పుడూ కోరుకుంటామని, ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఐసీఏఐ అధ్యక్షుడు చరణ్‌జోత్ సింగ్ నందా, హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ చిన్న సీతారాంరెడ్డి, ఐటీ, ఐటీఈఎస్ రంగాల ప్రముఖులు, దేశంలోని వివిధ నగరాలకు చెందిన చార్టెడ్ అకౌంటెంట్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

బీఆర్ఎస్ కృషితో

# జీసీసీల అడ్డాగా హైదరాబాద్

## పదేండ్లలో అనేక అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించాం

## ఐటీ అభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకొచ్చాం

## దేశంతోపాటు, అమెరికాలో కూడా లేని విధానాలు తెచ్చాం

### జీసీసీ సమ్మిట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



గురువారం హైదరాబాద్‌లో జీసీసీ సమ్మిట్‌లో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితరులు

హైదరాబాద్, అక్టోబర్ 9 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన పాలసీలతో గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హైదరాబాద్ రాజధానికి మారిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో 'ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ)' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'జీసీసీ సమ్మిట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీసీసీలను ఆకర్షించడంలో దేశంలో హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచిందని, త్వరలోనే మొదటి స్థానానికి చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. హైదరాబాద్ నగరం బెంగళూరును దాటి మరింత ప్రగతిని సాధించాలని కోరుకుంటున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. హైదరాబాద్ జీసీసీ రాజధానిగా మారడం వెనక బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఎంతగానో ఉన్నదని, పదేండ్ల పాటు అన్ని రంగాల్లో నగరాన్ని సమగ్రంగా తీర్చిదిద్దడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. చార్టెడ్ అకౌంటెంట్లు సంప్రాదాయ అకౌంటింగ్ వృత్తికే పరిమితం కాకుండా గ్లోబల్ బిజినెస్ లీడర్‌షిప్ భాగస్వామ్యం కావడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. దేశంలో 1,600కు పైగా జీసీసీలు తమ కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, వీటి ద్వారా 19 లక్షల మంది ఐటీ నిపుణులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. జీసీసీలకు పెరుగుతున్న డిమాండ్‌తో వచ్చే ఐదేండ్లలో వీటి సంఖ్య 2,500కి చేరుకుంటున్నదన్నారు. అలాగే 50 లక్షల మంది టెక్నాలజీ నిపుణులు మన ఆర్థిక వ్యవస్థను 100 బిలియన్ డాలర్లకు చేరుస్తారనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

#### 'టీఎస్ఐపాస్'తో కంపెనీల క్యూ

బీఆర్ఎస్ హయాంలో ఐటీ రంగం అభివృద్ధికి అనేక పాలసీలు తీసుకొచ్చినట్టు ఆయన తెలిపారు. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్.. వ్యక్తుల ఆధారంగా కాకుండా వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారా అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్మడం వల్లనే ఇది సాధ్యమైందని వ్యాఖ్యానించారు. అందులో భాగంగానే తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదట టీఎస్ ఐపాస్‌ను ప్రవేశపెట్టినట్టు గుర్తు చేశారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా కొత్తగా కంపెనీ పెట్టాలనుకునే వారికి ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో భాగంగా ప్రభుత్వం అనుమతితో పని లేకుండా మొదటి రోజు నుంచే తమ కార్యకలాపాలు సాగించేలా వ్యవస్థను రూపొందించినట్టు వెల్లడించారు. తాము చొరవ చూపి తీసుకొచ్చిన ఈ అద్భుతమైన కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఈ చర్యల్లో భాగంగా ఆన్‌లైన్ ద్వారా తమ కంపెనీ వివరాలు అందించి కేవలం 15 రోజుల్లోనే పూర్తిస్థాయి అనుమతి పొందే వెసులుబాటు తీసుకొచ్చినట్టు వివరించారు. ఒక వేళ ఏదైనా కారణాలతో 15 రోజుల తర్వాత అనుమతి లభించకుంటే ఆ మరుసటి రోజు నుంచి నేరుగా ఆన్‌లైన్ ద్వారా అనుమతి వచ్చేలా టీఎస్ఐపాస్ రూపొందించినట్టు వివరించారు. అనుమతి ఇవ్వడంలో జాప్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి జరిమానా విధించేలా ఓ సిస్టమ్‌ను పకడ్బందీగా అమలు పర్చినట్టు పేర్కొన్నారు. టీఎస్ఐపాస్ లాంటి కార్యక్రమం దేశంతో పాటు అమెరికాలో కూడా ఎక్కడా లేదని కేటీఆర్ తెలిపారు. తాము ప్రవేశపెట్టిన విధానంతో కంపెనీలు హైదరాబాద్‌కు క్యూ కట్టినట్టు వివరించారు.

## టాస్క్‌తో యువతలో నైపుణ్యాలు




తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా యువతలో నైపుణ్యాన్ని పెంపొందించినట్టు కేటీఆర్ వెల్లడించారు. ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను టాస్క్ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. జీసీసీ సెంటర్లలో సైతం టాస్క్ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది ఉద్యోగాలు చేస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు. ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడం వల్లనే ఈ ఫలితాలు సాధించగలిగామన్నారు. హైదరాబాద్ వారసత్వ కట్టడాలకు నిలయంగా విరాజిల్లుతున్నదని, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆకాశహర్మ్యాలు మాన్‌హట్టన్‌ను తలపిస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్ మెట్రో, అద్భుతమైన రోడ్లు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఇండస్ట్రియల్ పార్క్, డాటా కనెక్టివిటీలను బీఆర్ఎస్ హయాంలో నిర్మించినట్టు వివరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీహబ్‌ను ఇక్కడే నిర్మించినట్టు గుర్తు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చొరవ చూపాలని జీసీసీ సమ్మిట్‌కు వచ్చిన ప్రతినిధులు, సీఏలను ఈ సందర్భంగా కేటీఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీఏఐ ప్రెసిడెంట్ చరణ్‌జోత్ సింగ్ నందా, వైస్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్, కన్వీనర్ సంజీబ్ సంఘీ, డిప్యూటీ కన్వీనర్ అభయ్, శ్రీధర్ ముప్పాల, సంజీవ్ కుమార్ సింఘాల్, జై అజిత్, పురుషోత్తమ్‌లాల్ ఖండేల్‌వాల్, పంకజ్ షా, మధుకర్ నారాయణ్, కే శ్రీప్రియ, ఐసీఏఐ సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి

# గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల రాజధానిగా హైదరాబాద్

## బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి వల్లే పెట్టుబడులు: కేటీఆర్



సాక్షి, హైదరాబాద్: గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ నగరం రాజధానిగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు అన్నారు. జీసీసీలతో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో త్వరలో బెంగళూరును అధిగమించి మొదటి స్థానంలోకి రావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో గురువారం ప్రారంభమైన రెండు రోజుల సదస్సును ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. 'గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ రాజధానిగా మారడం వెనుక బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. పదేళ్లలో అన్ని రంగాల్లో హైదరాబాద్ నగరాన్ని సమగ్రంగా తీర్చిదిద్దడం వల్లనే ఇది సాధ్యమవుతోంది. అధికారంలో ఉన్నప్పుడు వ్యక్తుల ఆధారంగా కాకుండా శాశ్వతంగా మంచి ఫలితాలు వచ్చేలా వ్యవస్థలను, చట్టాలను, సంస్కరణలను తీసుకురావడం వలన తెలంగాణ వ్యాపార, వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో అగ్రస్థానంలో నిలిచింది. హైదరాబాద్‌లో ఉన్న అపార అవకాశాలను ఉపయోగించుకొని మరిన్ని పెట్టుబడులు వచ్చేలా చార్టెడ్ అకౌంటెంట్‌లు కృషి చేయాలి. దేశంలో డిజిటల్ ఫైనాన్షియల్ ఎకోసిస్టమ్‌కు సంబంధించిన రంగంలో చార్టెడ్ అకౌంటెంట్లు కీలకంగా మారారు. ప్రభుత్వంలో ఉన్నా లేకపోయినా తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రావాలని కోరుకుంటాం'అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# సీఐడీ ఎస్పీలుగా సంగ్రామ్‌సింగ్, షేక్ సలీమా

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఇద్దరు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అదనపు డీజీగా ఉన్న 2017 బ్యాచ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్‌ను సీఐడీ ఎస్పీగా బదిలీ చేశారు. అలాగే వరంగల్ కమిషనరేట్‌లో సెంట్రల్ జోన్ డీసీపీగా పనిచేస్తున్న షేక్ సలీమాను సీఐడీ ఎస్పీగా బదిలీ చేయడంతోపాటు మహిళా భద్రతా విభాగానికి అటాచ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

Telangana Today
E-PAPER
FOR LOCAL TO GLOBAL NEWS

# 'In govt or not, BRS always strives for Telangana's growth'

STATE BUREAU
Hyderabad

BRS working president KT Rama Rao said Hyderabad was fast emerging as the capital of Global Capability Centres (GCCs) in India and expressed confidence that the city, currently ranked second in the country, would soon overtake Bengaluru. He said the city's transformation into a GCC powerhouse was the result of a decade of planned development and institutional reforms initiated by the previous BRS government.

Speaking at the third edition of the GCC Summit Series 2025 organised by the Institute of Chartered Accountants of India (ICAI) here on Thursday, Rama Rao said Hyderabad's progress was built not on individuals, but on systems and policies that guarantee stability and long-term growth. He credited the reforms in governance, business facilitation, and infrastructure by the BRS regime for making Telangana a top destination for global investors in IT, banking, pharma, and healthcare sectors.

"When BRS was in power, we did our best to ensure that the vibrancy and innovative edge that Hyderabad has is constantly up. Innovation is not confined to the technology sector, but it can also happen in governance. We brought reforms like TS-iPASS to attract global investments, which are not available even in the US," he added.

The former Minister appealed to the present Congress government to sustain the growth momentum and continue attracting major investments, regardless of political differences. "Whether we are in power or not, I want to see Telangana prosper. I hope Hyderabad soon becomes number one in global capability centres," he said.

Highlighting Hyderabad's potential, Rama Rao urged chartered accountants to play a proactive role in strengthening investor confidence. "The importance of CAs has increased immensely in the era of economic reforms and digital finance. They are the backbone of compliance, transparency, and corporate governance," he noted.




The Institute of Chartered Accountants of India (Set up by an Act of Parliament) is having 5 Regional offices, more than 200 Branches across the country and more than 80 Chapters across the World. The ICAI is having about 5,00,000 members and more than 08 lakh students pursing CA course. Global Capability Centres (GCC Summit) on 09th & 10th October, 2025 at HICC Novotel, Hitech-city Chief Guest K. Taraka Rama Rao, Former Cabinet Minister , graced by Jayesh Ranjan, IAS , Singh Nanda, Dayaniwas Sharma, Sridhar Muppala, Sanjib Sanghi & Abhay Kumar Chhajed.are seen.





# 3rd Global Capability Centres Summit Concludes in Hyderabad

DECCAN NEWS SERVICE
HYDERABAD




The 3rd Global Capability Centres (GCC) Summit, organized by the Institute of Chartered Accountants of India (ICAI) on October 9–10, 2025, concluded successfully at HICC Novotel, Hitech City, Hyderabad. Themed "From Ledgers to Global Leadership", the Summit highlighted the evolving role of chartered accountants in strengthening Global Capability Centres, which have become pivotal to India's emergence as a global services hub.

The two-day Summit brought together ICAI members, industry leaders, government officials, and global service sector experts. The event was supported by key ecosystem partners, including the Ministry of Electronics and Information Technology, Ministry of External Affairs, Ministry of Commerce and Industry, IFSCA, SEPC, Invest India, NSDC, and various industry associations.

Shri K. Taraka Rama Rao, former Cabinet Minister of Telangana State, graced the Summit as Chief Guest, while Shri Jayesh Ranjan, IAS, Special Chief Secretary for Youth Advancement, Tourism, and Culture, Government of Telangana, was among the distinguished dignitaries. Other prominent participants included CA Charanjot Singh Nanda, President, ICAI; ICAI Central Council members; CA Dayaniwas Sharma; CA Sridhar Muppala; CA Sanjib Sanghi; and CA Abhay Kumar Chhajed.

During the proceedings, sessions focused on how chartered accountants can enhance operational efficiencies, governance frameworks, and strategic leadership within GCCs. Discussions emphasized India's positioning as a global services hub and the importance of skilled financial professionals in driving innovation, compliance, and sustainable growth in the sector.

The Summit also featured interactive panels, workshops, and knowledge-sharing sessions aimed at equipping ICAI members with insights into emerging trends, technology adoption, and leadership strategies in the global services industry.

ICAI representatives highlighted that such initiatives reinforce the Institute's commitment to keeping its 5 lakh members and 8 lakh CA students updated with global industry developments, while also promoting India's talent and leadership capabilities on the international stage.

The Summit concluded with a call for continued collaboration among industry, government, and professional bodies to strengthen India's Global Capability Centres ecosystem, underscoring the critical contribution of chartered accountants to national and global growth.